# TENTH CLASS MODEL PAPER

**2020 New Pattern**

## SUMMATIVE ASSESSMENT - 2

## SOCIAL STUDIES PAPER - II

**Time: 2 Hrs. 45 Min.** **(Telugu Version)** **Max.Marks: 50**

సూచనలు

1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు జవాబు పత్రంలోనే రాయాలి.
2. ప్రశ్నపత్రంలో మొత్తం 4 సెక్షన్‌లు, 33 ప్రశ్నలు ఉంటాయి.
3. సెక్షన్-IV లోని ప్రశ్నలకు అంతర్గత ఎంపిక ఉంటుంది.
4. ప్రశ్నపత్రం చదవడానికి 15 నిమిషాలు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించాలి.

### సెక్షన్ - I

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.

ii) ప్రతి ప్రశ్నకు $\frac{1}{2}$ మార్కు. $12 \times \frac{1}{2} = 6$

1. సమాచార హక్కు చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఏ సంవత్సరంలో ఆమోదించింది?
2. 'దేశ విభజన తర్వాత శాంతి సౌభ్రాతృత్వ సందేశాలను పంచుతూ అల్లర్లకు గురైన ప్రజల శిబిరాల మధ్య ఆసుపత్రుల్లో అతడు గడిపాడు. మొదటి స్వాతంత్ర్య సంబరాల్లో పాల్గొనలేదు.' ఈ వాక్యాల్లో చర్చించుకున్న జాతీయ నాయకుడు ఎవరు?
3. కిందివాటిలో సరికాని జతను గుర్తించి రాయండి.
   ఎ) సన్‌యెట్ సెన్ - ఆధునిక చైనా నిర్మాత
   బి) కెన్ సారోవివా - రైతాంగ విప్లవం
   సి) మావో జెడాంగ్ - సీపీసీ నాయకుడు
4. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో, మిత్ర రాజ్యాల కూటమికి సంబంధించి భిన్నమైన దాన్ని గుర్తించండి.
   బ్రిటన్, అమెరికా, జర్మనీ, రష్యా



5. చిత్రంలోని వ్యక్తి 'నాకొక కల ఉంది .....' అనే చరిత్రాత్మక ఉపన్యాసం చేశాడు. ఇతడి పేరు రాయండి.
6. మొదటి జతలోని రెండు అంశాల మధ్యగల సంబంధం ఆధారంగా రెండో జతను పూరించండి.
   ఇండియా : పార్లమెంటరీ విధానం :: అమెరికా : ?
7. భారతదేశంలో ప్రస్తుతం ఉన్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సంఖ్య?
8. 2019 అక్టోబరులో ప్రధాని నరేంద్రమోదీ మహాబలిపురంలో ఏ దేశ నాయకుడితో సమావేశమయ్యారు?
9. కింది సమాచారాన్ని పూరించండి.
   **ఆర్థిక మాంద్యం నాటి పరిస్థితులు**
   నిరుద్యోగం : పెరిగింది
   డిమాండ్ : తగ్గింది
   ధరలు : ?
10. కింది సమాచారాన్ని పరిశీలించి ఇచ్చిన ప్రశ్నకు సమాధానం రాయండి.




యునైటెడ్ ఫ్రంట్ సంకీర్ణ ప్రభుత్వంలోని జాతీయ పార్టీ పేరు రాయండి.

11. రెండో ప్రపంచయుద్ధంలో జర్మనీ చేపట్టిన మారణహోమంలో అత్యధిక సంఖ్యలో బలైనవారు ఎవరు?
12. కింది దేశాలను అవి ఉన్న స్థానం ఆధారంగా పడమర నుంచి తూర్పుకు అమర్చండి.
    జపాన్, కెనడా, చైనా, పోలెండ్

### సెక్షన్ - II

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.

ii) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. $8 \times 1 = 8$

13. ప్రాంతీయ పార్టీలకు రెండు ఉదాహరణలు రాయండి.
14. కింది అంశాలను సరైన కాలక్రమంలో అమర్చండి.
    ఎ) నానాజాతి సమితి ఏర్పాటు
    బి) ఐక్యరాజ్య సమితి ఏర్పాటు
    సి) రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభం డి) రష్యా విప్లవం
15. చిత్రంలోని వ్యక్తికి సంబంధించిన అంశాన్ని గుర్తించి రాయండి.



ఎ) భారతదేశ మొదటి రాష్ట్రపతి
బి) భారతదేశ మాజీ ప్రధాని
సి) మొదటి కాంగ్రెసేతర ప్రధాని
డి) భారతదేశ ఆఖరి గవర్నర్ జనరల్

16. ఏకకేంద్ర, సమాఖ్య ప్రభుత్వ వ్యవస్థల మధ్యగల తేడాలను తెలపండి.
17. ప్రఖ్యాతి గాంచిన ఒక ఉపన్యాసంలో పేదల కోసం ఖర్చు పెడుతున్న ప్రతి రూపాయిలో 15 పైసలు కూడా వారికి చేరడం లేదని రాజీవ్ గాంధీ అన్నారు. దీనితో మీరు ఏకీభవిస్తారా? ఎందుకో కారణం రాయండి.
18. బాక్సు 'ఎ'లో ఉన్న లోగో బాక్సు 'బి'లో ఉన్న ఏ అంతర్జాతీయ సంస్థకు చెందినది?

ఎ) 

బి) WHO
UNO
UNICEF

19. కింది పట్టికను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| కాలపట్టిక | |
|---|---|
| అంశం | సంవత్సరం |
| ముస్లిం లీగు ఏర్పాటు | 1906 |
| మహ్మద్ ఇక్బాల్ అధ్యక్షోపన్యాసం | 1930 |
| క్విట్ ఇండియా ఉద్యమం | 1942 |
| బొంబాయిలో రాయల్ నౌకాదళం నిరసన | 1946 |

@Venkey99

ఎ) క్విట్ ఇండియా అంటే ఏమిటి?
బి) 1946లో జరిగిన సంఘటన ఎక్కడ జరిగింది?

20. కింది పటాన్ని అవగాహన చేసుకొని ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




ఎ) మధ్యప్రదేశ్‌కు దక్షిణాన ఉన్న రాష్ట్రం ఏది?
బి) నర్మదానది పరీవాహక ప్రాంతంలోని రెండు జలవిద్యుత్ కేంద్రాల పేర్లు రాయండి.

### సెక్షన్ - III

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.

ii) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు. $8 \times 2 = 16$

21. గ్రీన్‌పీస్ ఉద్యమం ఎందుకు జరిగింది?
22. భారత రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను తెలపండి.
23. వర్సయిల్స్ ఒప్పందంలోని ముఖ్యమైన అంశాలు ఏవి?
24. కింది పటం ఆధారంగా ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.




ఎ) జపాన్ నియంత్రణలో లేని రెండు దేశాలను రాయండి.
బి) జపాన్ నియంత్రణలో ఉండి, భారతదేశానికి తూర్పున ఉన్న రెండు ప్రాంతాలను రాయండి.

25. లోక్ అదాలత్ వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి?
26. వియత్నాంలో జరిగిన జాతీయ ఉద్యమాల్లో పాఠశాల విద్య పాత్ర ఏమిటి?
27. సుభాష్ చంద్రబోస్‌లో మీకు నచ్చిన గుణాలు ఏవి? ఎందుకు?
28. కింది రేఖా చిత్రాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

**భారత్, పాకిస్థాన్‌ల సైనిక ఖర్చు**




a) ఈ సమాచారాన్ని ప్రచురించిన సంస్థ పేరు ఏమిటి?
b) 2000 సంవత్సరం నాటికి ఏ దేశం తన జీడీపీలో ఎక్కువ శాతం సైన్యంపై ఖర్చు చేసింది?

### సెక్షన్ - IV

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.

ii) ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక ఉంటుంది.

iii) ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు. $5 \times 4 = 20$

29. a) దేశ విభజనకు దారితీసిన పరిస్థితులను వివరించండి.
    (లేదా)
    b) రెండు ప్రపంచ యుద్ధాలు చెలరేగడానికి గల తక్షణ, ప్రధాన కారణాలను రాయండి.
30. a) ప్రస్తుతం భారత్ - పాకిస్థాన్‌ల మధ్య సంబంధాలు ఎలా ఉన్నాయి?
    (లేదా)
    b) 'టెలికాం విప్లవం' ద్వారా వచ్చిన మార్పులు ప్రస్తుతం మానవాళి జీవన విధానంపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతున్నాయి?
31. a) 'నైజీరియాకు ముఖ్య వనరైన చమురును వెలికి తీయడం వల్ల సాధారణ ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఒనగూడలేదు. అంతేకాకుండా విదేశీ చమురు కంపెనీలు పర్యావరణాన్ని పట్టించుకోకుండా యథేచ్ఛగా చమురు వెలికితీయడం వల్ల తీర ప్రాంత వాతావరణంలో అనేక సమస్యలు ఏర్పడ్డాయి'. దీనిపై వ్యాఖ్యానించండి.
    (లేదా)
    b) 'ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి, శాంతిభద్రతలు నెలకొల్పడానికి, దేశ సమగ్రతను కాపాడటానికి; సామాజిక, ఆర్థిక మార్పులను కొనసాగించడానికి అత్యవసర పరిస్థితి అవసరమైందని ప్రభుత్వం దాన్ని సమర్థించుకుంది'. దీనిపై మీ అభిప్రాయాలు రాయండి.
32. a) కింది కాలపట్టిక ఆధారంగా ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




ఎ) పట్టికలో తెలిపిన సంఘటనలు ఏ దేశంలో జరిగాయి?
బి) పౌరయుద్ధం అంటే ఏమిటి?
సి) భూముల ఏకీకరణ ఎప్పుడు ప్రారంభమైంది?
డి) 1918 - 20ల మధ్య జరిగిన సంఘటనలేవి?

(లేదా)

b) ఇచ్చిన రేఖాచిత్రాన్ని పరిశీలించి మీ విశ్లేషణను రాయండి.




33. ప్రపంచపటంలో కిందివాటిని గుర్తించండి.
    a) ఎ) రెండో ప్రపంచ యుద్ధంలో అణుబాంబులకు బలైన దేశం
    బి) ఆర్థికమాంద్యం వల్ల అన్నిటికంటే ఎక్కువగా ప్రభావితమైన దేశం
    సి) 19వ శతాబ్దం మధ్యకాలంలో వియత్నాంను పరిపాలించిన దేశం
    డి) ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయం ఉన్న నగరం
    (లేదా)
    b) ఎ) నైజీరియా బి) వియత్నాం సి) రష్యా డి) చిలీ

- బొమ్మిడి నారాయణరావు

**టెన్త్ క్లాస్ స్టడీ మెటీరియల్ & మోడల్ పేపర్లు**

● పదో తరగతికి సంబంధించిన మరింత సమాచారం, నిపుణుల సూచనల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ లేదా **https://tinyurl.com/y5yc79s7** లింక్‌పై క్లిక్ చేయండి.